నివేదించదగినది

భారత అత్యున్నత న్యాయస్థానంలో క్రిమినల్ అప్పిలేట్ అధికార పరిధి

క్రిమినల్ అప్పీల్ నెం. 561/2022

(ఎస్.ఎల్.పి(క్రిమినల్) నెం. 1788/2022 నుండి తలెత్తింది)

మల్లడ కె శ్రీ రామ్ .... **అప్పీలుదారు(లు).**

వర్సెస్

తెలంగాణ రాష్ట్రం & ఇతరులు ..... **ప్రతివాదు(లు).**

తీర్పు

న్యాయమూర్తి, డాక్టర్ ధనంజయ వై చంద్రచూడ్,

1. అనుమతి మంజూరు చేయబడింది.

2. హేబియస్ కార్పస్ రిట్ కోరుతూ దాఖలు చేసిన రిట్ పిటిషన్ను తిరస్కరిస్తూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన హైకోర్టు విభాగ ధర్మాసనము(డివిజన్ బెంచ్) 25 జనవరి 2022 తేదినాటి తీర్పు నుండి ఈ అప్పీల్ తలెత్తింది.

3. అప్పీలుదారుడి సోదరుడు[1] హైదరాబాదు లోని బంజారా హిల్స్ లోని శ్రీశ్రీ ఇక్సోరా కార్పొరేట్ సర్వీసెస్ అనే సంస్థలో[2] ఉద్యోగిగా పనిచేశారు. కంపెనీలోని మరో ఉద్యోగి కె మహేందర్, ఎటువంటిఅధికార పత్రము లేకుండా ఫెడరల్ బ్యాంకులో జీతం ఖాతా తెరిచాడని మరియు నిర్బంధితుడితో కుట్ర పన్ని 450 మంది ఉద్యోగార్థుల నుండి రూ.85 లక్షలు వసూలు చేశాడని ఆరోపిస్తూ, 13 అక్టోబర్ 2020న, కంపెనీ తరఫున బంజారా హిల్స్ ఎస్.హెచ్.ఓ.కు ఫిర్యాదు చేయబడింది, కంపెనిలో హెచ్.ఆర్. విభాగం ఇన్చార్జ్ గా ఉన్న సహ నిందితుడు, నిర్బంధితుడితో కలిసి, కంపెనిలో

[1] "నిర్బంధితుడు"

[2] "కంపెని"

ఉద్యోగం ఇస్తామని తప్పుడు సమాచారమిస్తూ వ్యక్తుల నుండి డబ్బు వసూలు చేయడానికి ప్రణాళిక రచించాడని, బ్యాంక్ ఖాతా తెరవడానికి, యూనిఫాంలు సరఫరా చేయడానికి ఆశావహుల నుండి డబ్బు వసూలు చేశాడని ఆరోపించబడింది.

4. మొదటి ప్రధమ సమాచార నివేదిక అయిన ఎఫ్.ఐ.ఆర్. నెం. 675/2020,15 అక్టోబర్ 2020 న బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్లో కె.మహేంద్ర (ఎ-1) మరియు నిర్బంధితుడిపై (ఎ-2) పై భారత శిక్షాస్మృతి 1860[3]లోని శిక్షార్హమైన 408, 420, 506 మరియు 120బి సెక్షన్ల క్రింది నేరాలకు నమోదు చేయబడింది. 17 డిసెంబర్ 2020న, వేరొక సమాచారం ఇచ్చిన వ్యక్తి ద్వారా అవే ఆరోపణల ఆధారంగా భారత శిక్షాస్మృతి 408, 420 మరియు 120బి సెక్షన్ల క్రింద శిక్షార్హమైన నేరాలకు గాను నిర్బంధితుడిపై ఛత్రినాకా పోలీస్ స్టేషన్ లో మరో ప్రధమ సమాచార నివేదిక ఎఫ్.ఐ.ఆర్. నెం. 343/2020 నమోదు చేయబడింది. మొదటి కేసులో, 2020 డిసెంబర్ 17న, రెండవ కేసులో, 2021 జనవరి 4న పి.టి. వారెంట్ అమలుపై నిర్బంధితుడిని అరెస్టు చేశారు. మొదటి కేసులో, నిర్బంధితుడిని అభియోగపత్రము(ఛార్జ్ షీట్) దాఖలు చేసే వరకు సోమవారాల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య బంజారా హిల్స్ పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ముందు హాజరు కావాలనే షరతుకు లోబడి, 31 డిసెంబర్ 2020 తేది నాటి ఉత్తర్వు ప్రకారం 8 జనవరి 2021న జామీనుపై విడుదల చేశారు. రెండవ కేసులో, నిర్బంధితుడిని మూడు నెలల కాలానికి ఆదివారాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య ఛత్రినాకా పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ. ముందు హాజరుకావాలనే షరతుకు లోబడి, 2021 జనవరి 11 తేది నాటి ఉత్తర్వు ద్వారా జామీనుపై విడుదల చేశారు. మొదటి కేసులో అభియోగపత్రము(ఛార్జ్ షీట్) సమర్పించినట్లు కోర్టుకు తెలియజేశారు.

5. తెలంగాణ అక్రమ రవాణాదారులు, దుండగులు, మాదకద్రవ్యాల నేరస్తులు, గూండాలు, అనైతిక ట్రాఫిక్ నేరస్తులు, భూ కబ్జాదారులు, నకిలీ విత్తన నేరస్తులు, క్రిమిసంహార నేరస్తులు, ఎరువుల నేరస్తులు, ఆహార కల్తీ నేరస్తులు, నకిలీ డాక్యుమెంట్ నేరస్తులు, షెడ్యూల్డ్ వస్తువుల నేరస్తులు, అటవీ నేరస్తులు, గేమింగ్ నేరస్తులు, లైంగిక నేరస్తులు, పేలుడు పదార్థాల నేరస్తులు, ఆయుధ నేరస్తులు, సైబర్ క్రైమ్ నేరస్తులు ప్రమాదకర కార్యకలాపాల నివారణ మరియు వైట్ కాలర్ లేదా ఆర్థిక నేరస్తుల చట్టం, 1986[4]

[3] "IPC"

[4] "1986 తెలంగాణ చట్టము"

లోని సెక్షన్ 3 (2) నిబంధనల ప్రకారం 19 మే 2021న నిర్భందితుడి నిర్భందానికి ఉత్తర్వు జారీ చేయబడింది. నిర్భందించే ఉత్తర్వులను రాజ్యాంగంలోని ఆర్టికల్ 226 కింద హైకోర్టులో సవాలు చేశారు. ఉన్నత న్యాయస్థానపు విభాగ ధర్మాసనము(హైకోర్టు డివిజన్ బెంచ్) 25 జనవరి 2022తేది నాటి తన వివాదాస్పద తీర్పు మరియు ఉత్తర్వు ద్వారా పిటిషన్ను తోసిపుచ్చింది.

6. అప్పీలుదారు తరపున హాజరైన సీనియర్ న్యాయవాది శ్రీ ఎ సిరాజుద్దీన్, నిర్భందించే ఉత్తర్వులను జారీ చేసేటప్పుడు ముందస్తుగా నిర్బంధించే అధికారి మనసు లగ్నము చేయకపోవడము కనబడుతుందని విన్నవించారు. నిర్భందించే ఉత్తరువుకు దాదాపు ఐదు నెలల ముందు నిర్భందితుడికి జామీను మంజూరు చేయబడిందనే వాస్తవం నుండి అది స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ న్యాయవాది నివేదించారు. మొదటి కేసులో అభియోగపత్రము(ఛార్జ్ షీట్) దాఖలు చేసే వరకు, రెండవ కేసులో, వారంలో నిర్దేశించిన రోజులలో మూడు నెలల కాలానికి, నిర్భందితుడు సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్ ఎచ్ ఒ కు తెలియజేయాలనే షరతుకు లోబడి జామీను మంజూరు చేయబడింది. మొదటి కేసులో, నిర్భందించే ఉత్తర్వు తేదీకి ముందు, 19 మే 2021తేదిన అభియోగపత్రము(ఛార్జ్ షీట్) సమర్పించబడింది. పైన పేర్కొన్న విషయాలు, నిర్భందించే ఉత్తర్వు ప్రాతిపదికనే నిష్పలము చేసాయని విన్నవించబడింది. ఎందుకంటే, జామీను మంజూరు చేసేటప్పుడు కోర్టు విధించిన షరతును బట్టి నిర్భందితుడికి నిర్ణీత వ్యవధిలో సంబంధిత పోలీస్ స్టేషనుకు హాజరు కావాల్సిన అవసరం ఉందని, నిర్భందించే ఉత్తర్వు జారీ అయ్యే సమయానికి ఆ కాలం కూడా ముగిసిందని స్పష్టంగా తెలుస్తుంది. అంతేకాకుండా, ఈ కేసులో నిర్భందితుడి చర్యలు ప్రజా భద్రత ఉల్లంఘనకు దారితీసే పరిస్థితిని సృష్టించాయనే ప్రాతిపదికన నిర్భందించే ఉత్తర్వు ముందుకు సాగినప్పటికి, మరోవైపు, భవిష్యత్తులో ప్రజా భద్రత ఉల్లంఘన జరిగే అవకాశం ఉందనే భయం మాత్రమే ఉందని హైకోర్టు ముందు కమిషనర్ దాఖలు చేసిన ప్రతిజవాబు ప్రమాణపత్రము (కౌంటర్ అఫిడవిట్) నుండి స్పష్టంగా తెలుస్తుంది. రెండు క్రిమినల్ కేసులు నమోదు చేయబడిన దాదాపు ఏడు మరియు ఐదు నెలల తర్వాత నిర్భందించే ఉత్తర్వు జారీ చేయబడిందని వ్రాసిన వాస్తవాల నుండి స్పష్టంగా తెలుస్తుందని కూడా సమర్పించారు. పాత వివరాల ఆధారంగా నిర్భందము ఉందని అభ్యర్థించారు. నేరములకు సంబంధించిన చట్టపు సాధారణ సరళి, ఆరోపించిన ఉల్లంఘనతో వ్యవహరించడానికి సరిపోతుందని మరియు పైన పేర్కొన్న వాస్తవాల ఆధారంగా, నిర్భందితుడి నిర్భందము ఎటువంటి సమాధానపరిచే వివరాలపై ఆధారపడి లేదని వాదించబడింది.

7. ప్రతివాదుల తరఫున హాజరైన న్యాయవాది మోహిత్ రావు, నిర్బంధితుడికి ఆపాదించబడిన చర్యల స్వభావం, ఎక్కడయితే ఉద్యోగ ఆశావహులు భవిష్యత్తులో తమకు ఉపాధి లభిస్తుందనే వాగ్దానంతో వారి డబ్బును వెచ్చించడానికి ప్రలోభపెట్టబడతారో అటువంటి వైట్ కాలర్ నేరాన్ని కలుపుకుంటున్న వ్యవస్థీకృత చర్యల శ్రేణిలో ఒక భాగమని సమర్పించారు. అందువల్ల, నిర్బంధించే ఉత్తర్వులో జోక్యం చేసుకోకూడదని హైకోర్టు సరైన తీర్పు ఇచ్చిందని అభ్యర్థించబడింది.

8. ప్రారంభంలో, 1986, తెలంగాణ చట్టానికి సంబంధించిన నిబంధనలను వివరించడము అవసరం:

"**2. నిర్వచనాలు**.– ఈ చట్టంలో, సందర్భం వేరేవిధముగా కోరితే తప్ప–

(a) "ప్రజా భద్రత నిర్వహణకు ఏవిధంగానైనా ప్రతికూలముగా వ్యవహరించడం" అంటే ఒక మాదకద్రవ్యాల నేరస్తుడు, బందిపోటు దొంగ, ఔషధ నేరస్తుడు, గూండా, అనైతిక రవాణా నేరస్తుడు, భూకబ్జాదారు, నకిలీ విత్తన నేరస్థుడు, పురుగుమందుల నేరస్థుడు, ఎరువుల నేరస్థుడు, ఆహార కల్తీ నేరస్థుడు, నకిలీ దస్తావేజు (డాక్యుమెంట్) నేరస్థుడు, షెడ్యూల్డ్ వస్తువుల నేరస్థుడు, అటవీ నేరస్థుడు, జూదము (గేమింగ్) నేరస్థుడు, లైంగిక నేరస్థుడు, పేలుడు పదార్థాల నేరస్థుడు, ఆయుధాల నేరస్థుడు, సైబర్ నేరాల నేరస్థుడు మరియు వైట్ కాలర్ లేదా ఆర్థిక నేరస్థుడు, ప్రజా భద్రత నిర్వహణను ప్రతికూలంగా ప్రభావితం చేసే లేదా ప్రతికూలంగా ప్రభావితం చేసే అవకాశం ఉన్న ఏదైనా చర్యలో నిమగ్నమై ఉండుట లేదా నిమగ్నమై ఉండడానికి సన్నాహాలు చేయుట:

వివరణ. – ఈ నిబంధన కోసం, నిబంధనలో సూచించిన ఎవరైనా వ్యక్తుల ఏవైనా చర్యలు ప్రత్యక్షంగానైనా లేదా పరోక్షంగానైనా, సాధారణ ప్రజలలో లేదా ఏదైనాసాధారణ ప్రజల విభాగంలో అభద్రత భావనను లేదా ఏదైనా హాని, ప్రమాదం లేదా ఆందోళన లేదా అభద్రతా భావము కలిగిస్తుందని లెక్కించినపుడు లేదా జీవితానికి లేదా ప్రజారోగ్యానికి తీవ్రమైన విస్తృత ప్రమాదాన్ని కలిగించడానికి కారణమవుతుంటే లేదా ఉద్దేశించినట్లయితే, ప్రజా భద్రత వేరేవిషయాలతో పాటు ప్రతికూలంగా ప్రభావితమైందని లేదా ప్రతికూలంగా ప్రభావితమయ్యే అవకాశం ఉందని భావించబడుతుంది;

★★★

(x) **"వైట్ కాలర్ అపరాధి"** లేదా **"ఆర్థిక అపరాధి"** అంటే తెలంగాణ, ఆర్థిక సంస్థ డిపాజిటర్ల రక్షణ చట్టం, 1999 (చట్టం 17/1999) లేదా భారత శిక్షా స్మృతి, 1860 (ఇండియన్ పీనల్ కోడ్,

1860) లోని సెక్షన్లు 406 నుండి 409 లేదా సెక్షన్లు 417 నుండి 420 లేదా భారత శిక్షా స్మృతి, 1860 (ఇండియన్ పీనల్ కోడ్, 1860) లోని చాప్టర్ XVIII క్రింద శిక్షార్హమైన నేరాలకు పాల్పడే లేదా ప్రేరేపించే వ్యక్తి.

3.నిశి తంగా కొంతమంది వ్యక్తులను నిర్బంధిస్తూ ఆదేశాలు జారీ చేసే అధికారం. –(1) ఎవరైన మాదకద్రవ్యాల అపరాధి, బందిపోటు, ఔషధాల అపరాధి, అక్రమ రవాణాదారుడు, దోపిడీదారుడు, గూండా, అనైతిక రవాణా అపరాధి, భూ–కబ్జాదారుడు, నకిలీ విత్తన అపరాధి, పురుగుమందుల అపరాధి, ఎరువుల అపరాధి, ఆహార కల్తీ అపరాధి, నకిలీ డాక్యుమెంట్ అపరాధి, షెడ్యూల్డ్ వస్తువుల అపరాధి, అటవీ అపరాధి, జూదము(గేమింగ్) అపరాధి, లైంగిక అపరాధి, పేలుడు పదార్థాల అపరాధి, ఆయుధముల అపరాధి, సైబర్ నేర అపరాధి మరియు వైట్ కాలర్ లేదా ఆర్థిక అపరాధి ప్రజా శాంతిభద్రతల నిర్వహణకు భంగం కలిగించే ఏ విధంగానైనా వ్యవహరించకుండా నిరోధించే ఉద్దేశ్యంతో, ప్రభుత్వం అలా చేయాలని సంతృప్తి చెందితే, ఆ వ్యక్తిని నిర్బంధించాలని ఆదేశిస్తూ ఉత్తర్వు జారీ చేయవచ్చు.

(2) జిల్లా మేజిస్ట్రేట్ లేదా పోలీసు కమిషనర్ అధికార పరిధిలోని హద్దులలో ఏదైనా ప్రాంతంలో ప్రబలంగా ఉన్న లేదా ప్రబలంగా ఉండ బోయే పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, అలా చేయడం అవసరమని ప్రభుత్వం సంతృప్తి చెందితే, వారు, లిఖితపూర్వక ఉత్తర్వు ద్వారా, ఉత్తర్వులో పేర్కొన్న వ్యవధిలో, అటువంటి జిల్లా మేజిస్ట్రేట్ లేదా పోలీసు కమిషనర్, ఉప విభాగం(1) లో అందించినట్లుగా సంతృప్తి చెందినట్లయితే, పైన పేర్కొన్న ఉప విభాగం ద్వారా ఇవ్వబడిన అధికారాలను కూడా ఉపయోగించవచ్చని ఆదేశించవచ్చు:

అయితే, ఈ ఉప విభాగం క్రింద ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొన్న వ్యవధి మొదటి సారి మూడు నెలలకు మించరాదు, అయితే ప్రభుత్వం, పైన పేర్కొన్న విధంగా అలా చేయడం అవసరమని సంతృప్తి చెందినట్లయితే, అటువంటి వ్యవధిని ఏ సమయంలోనైనా ఒకసారి మూడు నెలలకు మించని కాలానికి కాలానుగుణంగా పొడిగించడానికి అటువంటి ఉత్తర్వును సవరించవచ్చు.

★★★

13. గరిష్టముగ నిర్భందించే కాలం. –సెక్షన్ 12 కింద ధృవీకరించబడిన ఈ చట్టం క్రింద చేసిన ఏదైనా నిర్భందించే ఉత్తర్వుకు అనుగుణంగా ఏ వ్యక్తినైనా నిర్బంధించగల గరిష్ట కాలం నిర్భందించే తేది నుండి పన్నెండు నెలలు ఉండాలి."

9. 19 మే, 2021తేది నాటి నిర్భందించే ఉత్తర్వు, నిర్భందితుడు 1986, తెలంగాణ చట్టంలోని సెక్షన్ 2 (x) కింద 'వైట్ కాలర్ అపరాధి' అని గమనిస్తుంది. అమాయకులైన ఉద్యోగ ఆశావహులను మోసం చేసిన అతని నేరం "అమాయక నిరుద్యోగ ఉద్యోగ ఆశావహులు/యువతలో పెద్ద ఎత్తున భయం మరియు భయాందోళనలను కలిగిస్తూ ఉంది. ఆ విధముగా అతను సమాజంలో శాంతి, ప్రశాంతత మరియు సామాజిక సామరస్యానికి భంగం కలిగించడంతో పాటు ప్రజా భద్రత నిర్వహణకు ప్రతికూలముగా వ్యవహరిస్తున్నాడు". "అతను బెయిల్ షరతులను ఉల్లంఘించవచ్చు మరియు తగిన నిర్భందించే ఉత్తర్వు ద్వారా అతన్ని నిరోధిస్తే తప్ప ప్రజా భద్రతకు హానికరమయ్యే అవే నేరాలకు పాల్పడే అవకాశం ఉందనే భయము" తో పాటు ఆరోపించిన నేరాలు అతని నిర్భండానికి ప్రాతిపదికగా గమనించబడ్డాయి.

10. చార్జిషీట్ దాఖలు చేసే వరకు ప్రతి వారం నిర్ణీత రోజున సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ కు తెలియజేయాలనే షరతుతో హైదరాబాదు లోని అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, 2021, జనవరి 8న నిర్భందితుడిని బెయిల్ పై విడుదల చేశారు. రెండవ కేసులో నిర్భందితుడుకి బెయిల్ మంజూరు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులో నిర్భందితుడు 2021, జనవరి 11 నుండి మూడు నెలల పాటు ప్రతి వారం ఆదివారం నాడు సంబంధిత పోలీస్ స్టేషన్ ముందు హాజరుకావాలని షరతు విధించారు. పర్యవసానంగా, బెయిల్ ఉత్తరువులకుఅనుభందముగా ఉన్న షరతుల పని 2021, ఏప్రిల్ నెలలో ముగిసింది. 19 మే, 2021తేది నాటి నిర్భందించే ఉత్తర్వు ఆ సవివర అంశాలను గమనించడములో విఫలమైంది మరియు మనస్సును లగ్నముచేయలేకపోవడాన్ని కలిగి ఉంది. నిర్భందితుడి ముందస్తు నిర్భందపు సహాయాన్ని తీసుకొన్న ప్రాతిపదిక ఏమంటే నిర్భందితుడు నకిలీ పత్రాల ఆధారంగా ఉద్యోగ ఆశావహులను మోసం చేశాడు, పర్యవసానంగా, 450 మంది ఆశావహులు మోసగించబడి, వారి నుండి 85 లక్షల రూపాయలు వసూలు చేయబడ్డాయి. నిర్భందితుడు తాను జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న రెండు కేసులలో బెయిల్ దరఖాస్తులను దాఖలు చేసినట్లు, మేజిస్ట్రేట్ అతనికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసినట్లు నిర్భందించే ఉత్తర్వు లో లిఖితపూర్వముగా ఉంది. అవే నేరాలకు పాల్పడుతూ అతను బెయిల్ షరతులను

ఉల్లంఘించవచ్చని భయపడ్డారు. బెయిల్ షరతులను ఉల్లంఘించినందుకు బెయిల్ రద్దు కోసం దర్యాప్తు అధికారులు ఎటువంటి దరఖాస్తును దాఖలు చేయలేదని గమనించతగును.

11. ఈ దశలో, మొదటి కేసు 2020, అక్టోబర్ 15న నమోదు కాగా, రెండవ కేసు 2020, డిసెంబర్ 17న నమోదైనది అనే వివరాన్ని గమనించాలి. 2021, జనవరి 8న జామీను మంజూరు చేయబడింది. నిర్బంధించే ఉత్తర్వు 19 మే, 2021న జారీ చేయబడి 26 జూన్, 2021న అమలు చేయబడింది. మొదటి ఎఫ్.ఐ.ఆర్. నమోదు అయిన దాదాపు ఏడు నెలల తర్వాత, రెండవ ఎఫ్.ఐ.ఆర్. నమోదు అయిన దాదాపు ఐదు నెలల తర్వాత నిర్బంధించే ఉత్తర్వు జారీ చేయబడింది. నిర్బంధించే ఉత్తర్వు స్పష్టంగా పాత విషయాలపై ఆధారపడి ఉంది మరియు బెయిల్ మంజూరు చేసేటప్పుడు నిర్బంధితుడిపై విధించిన షరతులు, సక్రమంగా పాటించబడ్డాయి మరియు కొనసాగింపుగా ఎటువంటి అతిక్రమణ సంఘటన జరుగలేదు అనే వాస్తవాలపై నిర్బంధించే అధికారి మనసు లగ్నము చేయకపోవడాన్ని సూచిస్తుంది. నిర్బంధించే అధికారి హైకోర్టు ముందు దాఖలు చేసిన ప్రతి జవాబు ప్రమాణ పత్రము(కౌంటర్ అఫిడవిట్), ఏ చర్యలపై ఎఫ్.ఐ.ఆర్.లు నమోదు చేయబడ్డాయో అవి భవిష్యత్తులో పునరావృతమయ్యే అవకాశం ఉందని, తద్వారా ప్రజా భద్రత ఉల్లంఘనకు దారితీస్తుందనే భయాన్ని మాత్రమే వ్యక్తం చేసింది. మొదటి ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేసి ఏడు నెలలు మరియు బెయిల్ పొందిన తరువాత దాదాపు ఐదు నెలల తరువాత నిర్బంధితుడిని నిర్బంధించాల్సిన అవసరానికి మరియు గత కేసులకు మధ్య సజీవ సన్నిహిత సంబంధాన్ని ఉందని దర్యాప్తు చేయడంలో హైకోర్టు విఫలమైంది.

12. శాంతిభద్రతలకు భంగం కలిగించడం, ప్రజా భద్రతకు భంగం కలిగించడం మధ్య వ్యత్యాసాన్ని **రామ్ మనోహర్ లోహియా వర్సెస్ బీహార్ రాష్ట్రం**[5] కేసులో రాజ్యాంగ ధర్మాసనం స్పష్టంగా పరిష్కరించింది. సమాజాన్ని పెద్దగా ప్రభావితం చేస్తే తప్ప ప్రతి అశాంతి ప్రజాభద్రతకు భంగం కలిగించే స్థాయికి చేరుకోదని కోర్టు నిర్ణయించింది. రాజ్యాంగ ధర్మాసనం ఇలా నిర్ణయించింది:

"51. మాకు ఇక్కడ ప్రజా భద్రత నిర్వహణకు ప్రతికూలముగా వ్యవహరించే అవకాశం ఉన్న వ్యక్తి నిర్బందాన్ని అనుమతించే భారత రక్షణ నియమాలలోని నియమం 30 క్రింద నిర్బంధించిన కేసు ఉంది, ఇది ని భయపెట్టడానికి మరియు నిర్బంధించడానికి అనుమతిస్తుంది. అటువంటి వ్యక్తిని నిర్బంధించకపోతే పర్యవసానము ప్రజా భద్రతకు రాబోవు కీడుతెలిసి భయపడదమే అవుతుంది.

[5] ఎఐఆర్ 1966 ఎస్ సి 740

శాంతిభద్రతల నిర్వహణ ద్వారా కూడా అశాంతి నిరోధించబడుతుందనడంలో సందేహం లేదు. అయితే అశాంతి అనేది విస్తృత మైనది. అందులో ఒక వైపు చిన్న ఆటంకాలు మరొక వైపు అత్యంత తీవ్రమైన విపత్తు సంఘటనలు ఉంటాయి. **"ప్రజా భద్రత" అనే వ్యక్తీకరణ అన్ని రకాల అశాంతిని తీసుకుంటుందా లేక వాటిలో కొన్నింటిని మాత్రమే తీసుకుంటుందా? దీనికి సమాధానం "ప్రజా భద్రత" ను "శాంతి భద్రతల" నుండి వేరు చేయడానికి ఉపయోగపడుతుంది, ఎందుకంటే రెండోది నిస్సందేహంగా అన్నింటినీ తీసుకుంటుంది. ప్రజా భద్రత కు విఘాతం కలిగిస్తే, ప్రజా శాంతి భంగమునకు దారితీయక తప్పదు.** ప్రతి **శాంతిభంగము ప్రజా భద్రతా విఘాతానికి దారితీయదు. ఇద్దరు తాగుబోతులు గొడవపడి పోట్లాడుకున్నప్పుడు గందరగోళపరిస్థితి ఉంటుంది కాని ప్రజా శాంతిభంగము కాదు. శాంతిభద్రతలను కాపాడుకునే అధికారాల క్రింద వారితో వ్యవహరించవచ్చు, కానీ వారు ప్రజా భద్రతకు భంగం కలిగిస్తున్నారనే కారణంతో వారిని నిర్బంధించలేము. గొడవపడే రెండు ప్రత్యర్థి వర్గాలలో ఒకటి మతపరమైన భావాలను పెంచడానికి ప్రయత్నించిందని అనుకుందాం. సమస్య ఇప్పటికీ శాంతిభద్రతలకు చెందినదే కాని, అది ప్రజల అభద్రతా భయాన్ని పెంచుతుంది. ఇతర ఉదాహరణలు ఊహించుకోవచ్చు. చట్టం ఉల్లంఘన ఎల్లప్పుడూ భద్రతను ప్రభావితం చేస్తుంది కాని అది ప్రజా భద్రతను ప్రభావితం చేస్తుందని చెప్పాలంటే, అది సమాజాన్ని లేదా ప్రజలను పెద్దగా ప్రభావితం చేయాలి. భారత రక్షణ చట్టం క్రింద చర్య తీసుకోవడానికి కేవలం శాంతిభద్రతల విఘాతం వల్ల ఏర్పడిన అశాంతి సరిపోదు.** అయితే, ప్రజా భద్రతను దెబ్బతీసే అశాంతిఅయితే చర్య తీసుకోవచ్చు. సాధారణ పరిస్థితులలో శాంతిభద్రతల నిర్వహణకు సహాయకారిగా కాకుండా ప్రజా భద్రతావిధ్వంసాన్ని నిరోధించడానికి నియమం 30 (1) (బి) క్రింద చర్య తీసుకునేందుకు జిల్లా మేజిస్ట్రేట్ అర్హుడు.

> **"52. ఆ విధంగా, ఈ కోర్టు తీర్పులలో (ఇంతకుముందు ఉదహరించిన) "ప్రజా భద్రత" "దేశ భద్రతను" ప్రభావితం చేసే వాటి కంటే తక్కువ ప్రాముఖ్యత కలిగిన భద్రతా రాహిత్యాలను కలిగిఉంటుందని చెప్పినట్లే, "శాంతిభద్రతలు" కూడా "ప్రజా భద్రత" ను ప్రభావితం చేసే వాటి కంటే తక్కువ ప్రాముఖ్యత కలిగిన భద్రతా రాహిత్యాలు కలిగిఉన్నట్లు కనిపిస్తుంది. మూడు కేంద్రీకృత వృత్తాలను ఊహించుకోవాలి. శాంతిభద్రతలు అతిపెద్ద వృత్తాన్ని సూచిస్తాయి. దానిలో ప్రజా భద్రతను సూచించే రెండవ వృత్తం మరియు దేశ భద్రతను సూచించే అతిచిన్న వృత్తాలు ఉంటాయి. అప్పుడు ఒక చట్టం శాంతిభద్రతలను ప్రభావితం చేయవచ్చు కాని ప్రజా భద్రతను ప్రభావితం చేయదు. ఒక చట్టం ప్రజా శాంతిభద్రతలను ప్రభావితం చేయవచ్చు కాని దేశభద్రతను ప్రభావితం చేయదని సులభముగా చూస్తాము.** "శాంతిభద్రతల నిర్వహణ" అనే

పదబంధాన్ని ఉపయోగించడం ద్వారా జిల్లా మేజిస్ట్రేట్ తన సొంత కార్యాచరణ రంగాన్ని విస్తృతం చేసుకుంటూ, భారత రక్షణ నిబంధనలకు ఒక క్లాజును జోడిస్తున్నారు.''

(గట్టిగా చెప్పబడింది)

13. **బంకా స్నేహశీల వర్సెస్ తెలంగాణ రాష్ట్రం**[6] కేసులో ఈ న్యాయస్థానపు ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం 1986 తెలంగాణ చట్టం క్రింద ముందస్తు నిర్బంధం కోసం ప్రాతిపదికయిన అమాయక వ్యక్తులను మోసం చేసిన నేరానికి సంబంధించిన ఇదే విధమైన వాస్తవ పరిస్థితిని పరిశీలించింది. అటువంటి రాబోవు కీడు తెలిసినప్పు[i]డు ఏర్పడే భయం ఒక నిందితుడికి బెయిల్ రద్దు చేయడాన్ని పరిశీలించుటకు ప్రాతిపదిక అయినప్పటికీ, ప్రజా భద్రత నిర్వహణకు స్పష్టమైన ముప్పు చూపగలిగితే తప్ప అది ముందస్తు నిర్బంధం కోసం నిర్దేశించిన ప్రమాణాలకు సరిపోదని కోర్టు నిర్ణయించింది. కోర్టు ఇలా నిర్ణయించింది:

"9..... పిటిషనర్ తరఫున హాజరైన విజ్ఞులైన న్యాయవాది మా ముందు మూడు అంశాలను లేవనెత్తారు. ఆయన పేర్కొన్న అన్నిటికంటే మొదటిది, ఫిర్యాదు చేసిన చర్యలకు మరియు నిర్బంధించే ఉత్తర్వు తేదీకి మధ్య దగ్గరి లేదా సజీవ సంబంధం లేదు. ఎందుకంటే మొదటి 3 ఎఫ్.ఐ.ఆర్.ల నుండి (ఎఫ్.ఐ.ఆర్.లు తేదీ 12-12-2019,12-12-2019 మరియు 14-12-2019) తెలుసుకోగలిగిన ఫిర్యాదు చేసిన చివరి చర్య, , డిసెంబర్ 2019 లో ఉండగా, నిర్బంధించే ఉత్తర్వు 9 నెలల తరువాత 28-9-2020 న జారీచేయబడింది. ఈ కేసుల వాస్తవాలపై "శాంతిభద్రతల" సమస్య మాత్రమే తలెత్తుతుందని, "ప్రజా భద్రత" సమస్య కాదని వాదించారు మరియు దానిని బలపరచడానికి ఈ కోర్టు ఇచ్చిన కొన్ని తీర్పులను ప్రస్తావించారు. ముందస్తు బెయిల్/బెయిల్ దరఖాస్తులు మంజూరు చేయబడినందున మాత్రమే నిర్బంధించే ఉత్తర్వు జారీచేయబడిందని మరియు అది పూర్తి వంకరగా ఉందని ఆయన వాదించారు. ఒకవేళ ఇంకేదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే మంజూరు చేసిన బెయిలును రద్దు చేయడానికి రాష్ట్రం చర్య తీసుకోవడం సరైన చర్యగాఉండి ఉండేది.

12. తెలంగాణ ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టంలోని సెక్షన్ 2 (x) క్రింద నిర్వచించిన విధంగా నిర్బంధితుడు "వైట్ కాలర్ అపరాధి" అనేది తీవ్ర వివాదాస్పదంగా ఉండకపోయినా, అతని చర్యలు ప్రజా భద్రత నిర్వహణను ప్రతికూలంగా ప్రభావితం చేస్తేనే లేదా ప్రతికూలంగా ప్రభావితం చేసే

[6] (2021) 9 ఎస్ సి సి 415

అవకాశం ఉంటేనే నివారణ నిర్బందపు ఉత్తర్వులను జారీ చేయవచ్చు. తెలంగాణ ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టంలోని సెక్షన్ 2 (ఎ) వివరణలో "ప్రజా భద్రత" అనేది సాధారణ ప్రజలకు లేదా దానిలోని ఏదైనా వర్గానికి హాని, ప్రమాదం లేదా ఆందోళన లేదా ఒక అభద్రత భావన లేదా ప్రాణాలకు లేదా ప్రజారోగ్యానికి తీవ్రమైన విస్తృత ప్రమాదం అని నిర్వచించబడింది.

15. ఐదు ఎఫ్.ఐ.ఆర్.లలో ఆరోపించబడినది "శాంతిభద్రతల" రంగానికి సంబంధించినదని ఎటువంటి సందేహం లేదు, వాటిలో వివిధ మోసం చర్యలు నిర్బందితుడికి ఆపాదించబడ్డాయి. అవి ఐదు ఎఫ్.ఐ.ఆర్.లలో పేర్కొన్న శిక్షాస్మృతిలోని మూడు సెక్షన్ల క్రింద శిక్షార్హమైనవి. నిర్బందించే ఉత్తర్వును నిశితంగా చదివితే, ఆ ఉత్తర్వుకు కారణం విస్తృతమైన ప్రజా హాని, ప్రమాదం లేదా హెచ్చరిక భయం కాదని స్పష్టంగా తెలుస్తుంది. కాని, నిర్బందితుడు ఐదు ఎఫ్.ఐ.ఆర్.లలో ప్రతిదానిలో కోర్టుల నుండి ముందస్తు బెయిల్/బెయిల్ పొందడంలో విజయవంతం కావడం మాత్రమే. ఒక వ్యక్తికి ముందస్తు బెయిల్/బెయిల్ తప్పుగా మంజూరు చేయబడితే, జాగ్రత్తతీసుకోవడానికి సాధారణ చట్టంలో ప్రసిద్ధ పరిష్కారాలు ఉన్నాయి. మంజూరు చేసిన బెయిల్ ఉత్తర్వులకు వ్యతిరేకంగా రాష్ట్రం ఎల్లప్పుడూ అప్పీల్ చేయవచ్చు మరియు/లేదా బెయిల్ రద్దు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. ముందస్తు బెయిల్/బెయిల్ ఉత్తర్వులను విజయవంతంగా పొందడము మాత్రమే నిర్బందానికి నిజమైన ఆధార మయినందున తెలంగాణ ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 2 (ఎ) లో పేర్కొన్న సాధారణ ప్రజలలో హాని, ప్రమాదం లేదా హెచ్చరిక భయము లేదా అభద్రత భావన ప్రస్తుత కేసు వాస్తవాలలోపూర్తిగా మృగ్యము మరియు ఉన్నట్లు నమ్మించబడినది.

32. ఈ కేసు వాస్తవాలలో, మేము ఎత్తి చూపినట్లుగా, నిర్బందితుడు, విడుదల చేయబడితే, ఎక్కువలో ఎక్కువ శాంతి భద్రతల ఉల్లంఘన భయముఏర్పడుతుందని చెప్పడము సాధ్యమవుతుంది. ఒకవేళ నిర్బందితుడు విడుదల చేయబడితే అమాయక వ్యక్తులను మోసం చేస్తూనే ఉంటాడని భయపడినట్లయితే, మంజూరు చేసిన బెయిల్ ఆదేశాలకు వ్యతిరేకంగా అప్పీల్ చేయడానికి మరియు/లేదా బెయిలును రద్దు చేయడానికి అది ఒక మంచి ఆధారం కావచ్చు. కాని, ఖచ్చితంగా నివారణ నిర్బంద శాసనం క్రింద సాగడానికి మార్గాన్ని అందించదు. అందువల్ల, మేము ఆ ప్రాతిపదికపై నిర్బందించే ఉత్తర్వులను రద్దు చేస్తున్నాము...."

14. **సామ అరుణ వర్సెస్ తెలంగాణ రాష్ట్రం**[7] లో, ఈ న్యాయస్థానపు ద్విసభ్య ధర్మాసనం 1986 తెలంగాణ చట్టం ప్రకారం పాత వివరాలపై ఆధారపడిన ఒక నిర్బంధించే అధికారి కేసును పరిశీలించింది. ఆ నిర్బందించే ఉత్తర్వు, నేరపూరిత కుట్ర, మోసం, అపహరణ మరియు బలవంతపు వసూలు నేరాలు కలిగి, తొమ్మిది నుండి పద్నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనలకు సంబంధించినది. ఆ నివారణ నిర్బందించే ఉత్తర్వు, సంఘటన మరియు నిర్బంధం మధ్య ప్రత్యక్ష మరియు సజీవ సంబంధాన్ని పరిశీలించకుండా జారీ చేయబడినదని, అది విచారణ లేకుండా శిక్షకు సమానమని ఈ న్యాయస్థానము నిర్ణయించినది. కోర్టు ఈ క్రింది విధముగా నిర్ణయించినది:

"17. అందువల్ల, పైన పేర్కొన్న నిర్బందించే ఉత్తర్వు పాత కారణాలపై జారీ చేయబడిందని మరియు నిర్బందితుడిని నిర్బంధించాలనే విషయాత్మక సంతృప్తిని పొందడానికి పరిశీలించగలిగి ఉండవలిసినవి కావని మేము సంతృప్తి చెందాము. పరిసర పరిస్థితుల దృష్ట్యా ఒక వ్యక్తి గత ప్రవర్తన ఆధారంగా అతని భవిష్యత్ ప్రవర్తన గురించిన సహేతుక అంచనా ప్రాతిపదికగా ఒక నిర్బందించే ఉత్తర్వు ఉండాలి. ఒక వ్యక్తి గత ప్రవర్తన మరియు అతన్ని విధిగా నిర్బంధించాల్సిన అవసరానికి మధ్య ఉండవలసిన సజీవ మరియు సమీప సంబంధం ఈ కేసులో త్రెంచబడిందని భావించాలి. పాత సంఘటనలపై ఆధారపడిన నిర్బందించే ఉత్తర్వును నిరోధపు నిర్బందించే ఉత్తర్వుగా ఉద్దేశించినప్పటికి విచారణ లేకుండా నేరానికి శిక్ష విధించే ఉత్తరువుగా పరిగణించాలి. నిరోధ నిర్బందించే ఉత్తరువు ఆవశ్యకమైన భావన ఏమిటంటే, ఒక వ్యక్తి నిర్బందము , ఏదో చేసిన దానికి అతన్ని శిక్షించడానికి కాదు. కాని, అది చేయకుండా నిరోధించడం. జి. రెడ్డియా వర్సెస్ ఎ.పి.రాష్ట్రం[జి.రెడ్డియావర్సెస్ ఎ.పి.రాష్ట్రం,(2012)2ఎస్.సి.సి.389:(2012)1ఎస్.సి.సి.(క్రిమినల్) 881] మరియు పి.యు. ఇక్బాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా [పి.యు. ఇక్బాల్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, (1992) 1 ఎస్.సి.సి. 434:1992 ఎస్.సి.సి.(క్రిమినల్) 184] లను చూడండి."

15. శాంతిభద్రతల ఉల్లంఘన జరుగుతుందనే భయం మాత్రమే "ప్రజా భద్రత నిర్వహణ" ను ప్రతికూలంగా ప్రభావితం చేసే ప్రమాణాన్ని పొందటానికి సరిపోదు. ఈ కేసులో, నిర్బందించే ఉత్తర్వుకు ఏడు నెలల ముందు నివేదించబడిన ఒక నేరం కారణంగా ప్రజా భద్రతకు భంగం కలుగుతుందనే భయానికి వాస్తవముగా ఎటువంటి ఆధారం లేదు. ముఖ్యముగా, 2021 జనవరి 8న నిర్బందితుడు బెయిల్ పై విడుదలయి తిరిగి జనవరి 8వ తేది.2021 న నిర్బందించబడేవరకు ఎటువంటి అలజడి

[7] (2018) 12 ఎస్ ఎస్ సి 150

నివేదికలు లేనందున, ప్రజా భద్రత ప్రతికూలముగా ప్రభావితమవుతుందనే భయము, కేవలము నిర్బంధించే అధికారి ఊహ మాత్రమే. చేసి, 2021 జూన్ 26 నుండి నిర్బంధములో ఉంచినప్పటి నుండి ఎటువంటి అశాంతి నివేదికలు లేనప్పుడు, ప్రజా భద్రతకు ప్రతికూల ప్రభావం పడుతుందనే భయం కేవలం నిర్బంధించే అధికార యంత్రాంగం యొక్క ఊహ మాత్రమే. నిర్బంధితుడిపై నున్న ఆరోపణలు తీవ్రమైనవి. ఏదేమైనా, ఒక వ్యక్తి నేర లిఖిత కార్యకలాపములో(క్రిమినల్ ప్రొసీడింగ్స్) చిక్కుకున్నంత మాత్రాన అతని వ్యక్తిగత స్వేచ్ఛను నిరోధ నిర్బంధమనే బలిపీఠముపై త్యాగము చేయలేము. నివారణ నిర్బంధ అధికారాలు అసాధారణమైనవి మరియు క్రూరమైనవి కూడా. వలసరాజ్యాల శకమునాటి వాటి మూలాన్ని గుర్తిస్తూ, దుర్వినియోగానికి అవకాశము లేని కఠినమైన రాజ్యాంగ రక్షణలతో అవి కొనసాగించబడ్డాయి. రాజ్యాంగములోని 22వ అనుచ్ఛేదము ప్రత్యేకముగా చొప్పించబడింది మరియు నిర్బంధించే అసాధారణమైన అధికారాలను క్రూరంగా మరియు ఏకపక్షంగా ఉపయోగించడానికి రాజ్యాధికారానికి సంక్రమించకుండా రక్షణకు రాజ్యాంగ సభలో విస్తృతముగా చర్చించబడింది. నిర్బంధించే అధికారి, వ్యక్తి విషయక సంతృప్తిపై ప్రభావం చూపే భౌతిక పరిస్థితుల పట్ల మనస్సు లగ్నము చేయకపోవడానికి ప్రస్తుత కేసు స్పష్టమైన ఉదాహరణ. నిర్బంధితుడిపై నమోదు చేసిన రెండు ప్రధమసమాచార నివేదికలు(ఎఫ్.ఐ.ఆర్.లు) సాధారణ క్రిమినల్ చట్టం ప్రకారం వ్యవహరించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నా .

16. ఈ కోర్టు నోటీసు జారీ చేసిన తర్వాత ప్రతివాదులకు అందజేయబడిందని కూడా మేము గమనిస్తాము. ప్రతి జవాబు ప్రమాణ పత్రము (కౌంటర్ అఫిడవిట్) దాఖలు చేయబడలేదు. హైకోర్టు ముందు దాఖలు చేసిన వివరణాత్మక మరియు సమగ్ర ప్రతి జవాబు ప్రమాణ పత్రము (కౌంటర్ అఫిడవిట్) ఇప్పటికే రికార్డులో ఉన్నందున ప్రతి జవాబు ప్రమాణ పత్రము (కౌంటర్ అఫిడవిట్) దాఖలు చేయడానికి మరింత సమయము ఇవ్వడానికి మేము నిరాకరించాము మరియు ప్రస్తుత కార్యకలాపాలు హైకోర్టు ముందు ఉన్న వివరాల ఆధారంగా వాదించబడ్డాయి. పౌరుల స్వేచ్ఛను రాజ్య అలసత్వానికి, ఆలస్యానికి వదిలివేయలేము. ఇంకా, హైకోర్టుముందు దాఖలు చేసిన ప్రతి జవాబు ప్రమాణ పత్రములో (కౌంటర్ అఫిడవిట్లో), ప్రతివాదులు, నిర్బంధితుడు తప్పనిసరిగా సలహా మండలిని తట్టాలని మరియు రిట్ పిటిషన్ అపరిపక్వ పద్ధతిలో దాఖలు చేయబడిందని వాదించారు. అయితే, **అర్నాబ్ మనోరంజన్ గోస్వామి వర్సెస్ మహారాష్ట్ర** రాష్ట్రం[8] కేసులో, ఈ న్యాయస్థానంపు ధ్విసభ్య ధర్మాసనం న్యాయస్థానాల

[8] (2021) 2 ఎస్ ఎస్ సి 427

మధ్యనున్న సాధారణ విధానపరమైన సోపానక్రమాన్ని గౌరవించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, ఆర్టికల్ 226 క్రింద హైకోర్టు రిట్ అధికార పరిధి నేర చట్టం యొక్క శక్తిని ఉపయోగించడం కోసం రాజ్య వ్యవస్థను ఆయుధముగాచేసారని నిరూపించిన వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛను రక్షించడానికి విస్తరించింది:

"68. శ్రీ కపిల్ సిబల్, శ్రీ అమిత్ దేశాయ్ మరియు శ్రీ చందర్ ఉదయ్ సింగ్ బెయిల్ మంజూరుకు సంబంధించిన విషయాలలో కోర్టుల విధానపరమైన సోపానక్రమాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొనడం నిస్సందేహంగా సరైనదే. ఏదేమైనా, హైకోర్టు తన న్యాయనిర్ణేత విధిని రెండు స్థాయిలలో నిర్వర్తించడంలో విఫలమైంది–మొదటిది, ఎఫ్.ఐ.ఆర్.ను రద్దు చేయాలన్న పిటిషన్లో మధ్యంతర దశలో ప్రాథమికంగా వాదించదగిన కేసు ఉందా అనే దానిని విలువకట్టడానికి నిరాకరించడం. రెండవది, మొదటిదానిపై ప్రాథమిక అభిప్రాయాన్ని ఇవ్వడంలో విఫలమైన పర్యవసానంగా మధ్యంతర బెయిలును తిరస్కరించడం. ఆర్టికల్ 226ను ప్రేరేపించే పిటిషన్లో మధ్యంతర ఉత్తర్వు ద్వారా పౌరుడిని రక్షించే అధికారం హైకోర్టుకు ఉంది. హైకోర్టు అలా చేయడంలో విఫలమైతే, అటువంటి జోక్యానికి పరిమితులు ఉన్నప్పటికీ, జోక్యం చేసుకోవడానికి నిరాకరిస్తే, ఈ కోర్టు రాజ్యాంగ న్యాయస్థానంగా తన పాత్రను, విధులను వదులుకున్నట్లు అవుతుంది. నేర చట్టపు శక్తిని ఉపయోగించడం కోసం రాజ్యపు పలుకుబడిని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ప్రాథమికంగా నిరూపించగల పౌరుడికి ఈ కోర్టు తలుపులు మూసివేయబడవు. పౌరులు స్వేచ్ఛను కోల్పోకుండా వారు మొదటి రక్షణ రేఖగా ఉండడము కొనసాగించేలా మన న్యాయస్థానాలు హామి ఇవ్వాలి. ఒక రోజు స్వేచ్ఛను కోల్పోవడం కూడా చాలా ఎక్కువ. మన నిర్ణయాలలోని లోతైన క్రమబద్ధ చిక్కుల గురించి మనం ఎల్లప్పుడూ జాగరూకతతో ఉండాలి."

17. గడచిన అయిదు సంవత్సరాలలో ఈ న్యాయస్థానము 1986 తెలంగాణ చట్టం క్రింద అయిదు నిర్బంధించే ఉత్తరువులను ప్రజా భద్రతా నిర్వహణ ప్రమాణాన్ని[9] ఇతర విషయాలతో పాటు తప్పుగా వర్తింపజేసినందుకు మరియు నిర్బందించే ఆదేశాలను జారీ చేసేటప్పుడు [10]పాత వివరాలపై ఆధారపడినందుకు రద్దు చేసిందని గమనించడము సందర్భోచితము. 1986 నాటి తెలంగాణ చట్టం

[9] **వి శాంత వర్సెస్ తెలంగాణ రాష్ట్రము,** (2017) 14 ఎస్ సి సి 577; **బంక స్నేహ షీల వర్సెస్ తెలంగాణ రాష్ట్రము,** (2021) 9 ఎస్ సి సి 415;

[10] **సామ అరుణ వర్సెస్ తెలంగాణ రాష్ట్రము**, (2018) 12 ఎస్ సి సి 150; **ఖాజా బిలాల్ అహ్మద్ వర్సెస్ తెలంగాణ రాష్ట్రము,** (2020) 13 ఎస్ సి సి 632

క్రింద కనీసం పది నిర్భందించే ఉత్తర్వులను గత ఏడాదిలోనే తెలంగాణ హైకోర్టు రద్దు చేసింది. ఈ సంఖ్యలు నిర్భందించే అధికారులు మరియు ప్రతివాది–రాష్ట్రం ద్వారా అసాధారణమైన నివారణ నిర్భంద అధికారాన్ని నిర్దాక్షిణ్యంగా ఉపయోగించడాన్ని సూచిస్తాయి. సలహా మండలి, హైకోర్టు మరియు సుప్రీంకోర్టులలోవిచారణలోనున్న ఉన్న నిర్భందించే ఆదేశాలకు సంబంధించిన సవాళ్లను పరిశీలించాలని మరియు చట్టబద్ధమైన ప్రమాణాలకు వ్యతిరేకంగానున్న నిర్భందించే ఉత్తర్వులోని న్యాయబద్ధతను వెలకట్టాలని మేము ప్రతివాదులను ఆదేశిస్తున్నాము.

18. తదనుగుణంగా మేము అప్పీలును అనుమతిస్తున్నాము మరియు 25 జనవరి 2022 తేదినాటి హైకోర్టు వివాదాస్పద తీర్పును రద్దుచేస్తున్నాము. 19 మే 2021న నిర్భంధితుడిపై జారీ చేయబడిన నిర్భందించే ఉత్తర్వు తదనుగుణంగా తిరస్కరించబడి రద్దు చేయ బడింది.

19. విచారణలో ఉన్న దరఖాస్తులు ఏవైనా ఉంటే, అవి పరిష్కరించబడ్డాయి.

.....న్యాయమూర్తి.

[డాక్టర్ ధనంజయ వై చంద్రచూడ్]

.....న్యాయమూర్తి.

[సూర్య కాంత్]

న్యూఢిల్లీ, ఏప్రిల్ 04,2022